
ప్రజాశక్తి

బుధవారం 9 జులై 2025

పార్వతీపురం మన్యం



సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి - పార్వతీపురంటౌన్

జిల్లా ప్రధాన కేంద్రంలో నిర్మితమవుతున్న మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి భవన నిర్మాణ పనులు వేగవంతం కావాలని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఆకస్మిక పర్యటనలో భాగంగా నిర్మాణ దశలో ఉన్న ఆసుపత్రిని కలెక్టర్ మంగళవారం సందర్శించారు. నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన ఇంజినీరింగ్ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. వీలైనంత త్వరగా నిర్మాణ పనులను పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ఈ ఆసుపత్రి అందుబాటు లోకి వస్తే స్థానికంగా ఉన్న వారితో పాటు చుట్టు ప్రక్కల మండలాలకు చెందిన రోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ పర్యటనలో ఆసుపత్రి వైద్యులు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మోగిన సమ్మె సైరన్

- ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నేడు నిరసనలు
- అన్ని విభాగాల్లోనూ సమ్మె నోటీసులు
- ప్రజలంతా సహకరించాలంటూ కార్మిక సంఘాల పిలుపు
- మద్ధతు ప్రకటించిన వామపక్ష పార్టీలు, ప్రజా సంఘాలు

ప్రజాశక్తి - విజయనగరం ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఉద్యోగ, కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సమ్మెలో భాగంగా ఉమ్మడి విజయనగరం జిల్లాలోనూ సమ్మె జరగనుంది. ఇందుకనుగుణంగా ఉద్యోగులు, కార్మికులు తమ శాఖలు, సంస్థల్లో ఇప్పటికే సమ్మె నోటీసులు అందజేసి సమ్మె సైరన్ మోగించిన సంగతి తెలిసిందే. బుధవారం తెల్లవారి నుంచే సమ్మె చేయనున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు సహకరించాలంటూ సిఐటియు, ఇఫ్టూ, ఎఐటియుసి తదితర ట్రేడ్ యూనియన్లు ఇప్పటికే పిలుపునిచ్చాయి. సమ్మెకు సిపిఎం, సిపిఐ సహా వామపక్ష పార్టీలు మద్ధతు ప్రకటించాయి.

కేంద్రంలో మూడో సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను మరింతగా కాలరాస్తోంది. ఇందులో భాగంగా పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను పక్కనబెట్టి, కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను అమల్లోకి తెచ్చింది. దీనివల్ల ముఖ్యంగా ఉత్పత్తి రంగాల్లో పని చేస్తున్న కార్మికులు, చిరుద్యోగులు తమ హక్కులను, సామాజిక న్యాయాన్ని కోల్పోనున్నారు. కార్మికులకు, పిఎఫ్, ఇఎస్ఐ తదితర సదుపాయాలు కల్పించడం లేదు. ముఖ్యంగా స్కీమ్ వర్కర్ల శ్రమదోపిడి జరుగుతోంది. పనికి తగ్గవేతనాలు ఇవ్వడం లేదు. ఉద్యోగ, పని భద్రత కల్పించడం లేదు. ఈనేపథ్యంలో జాతీయ కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపుమేరకు జిల్లాలోని అంగన్‌వాడీ, ఆయాలు, ఆశా, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు, విఆర్‌ఎలు, పరిశ్రమలు, గనుల్లో పనిచేస్తున్న సంఘటితర, అసంఘటిత రంగ కార్మికులు, గ్రీన్ అంబాస్‌డర్లు, మున్సిపల్, గ్రామ పంచాయతీ, ఆర్టీసి, రైల్వే, పోస్టల్, బ్యాంకులు, ఎల్ఐసి తదితర కేంద్ర ప్రభుత్వ సంస్థల్లోని ఉద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, ఉపాధి పథకంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిసెంట్లు, మేట్లు, కూలీలు సమ్మెకు సిద్ధమయ్యారు. బుధవారం విధులు పక్కనబెట్టి ర్యాలీలు, మానవ హారాలు, నల్ల బ్యాడ్జీల తదితర రూపాల్లో నిరసన తెలియజేయనున్నారు.

సమ్మె నేపథ్యంలో కార్మిక చట్టాల రద్దును ఉపసంహరించుకోవాలని, ఉద్యోగులు, స్కీమ్ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలనే తదితర డిమాండ్లు ట్రేడ్ యూనియన్లు చేస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాల్లో పని చేస్తున్న ఉద్యోగులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. ఆశాలు, అంగన్వాడీలు, మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు, శానిటేషన్ వర్కర్లు, విఒఎ, ఆర్‌పిలు తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేస్తున్నారు. అసంఘటితరంగ కార్మికులైన ఆటో, ముఠా, బిల్డింగ్, తోపుడుబండ్ల కార్మికులకు పిఎఫ్, ఇఎస్ఐతో కూడిన సమగ్ర చట్టం చేయాలని కోరుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వరంగ పరిశ్రమల్లో ఖాళీగా ఉన్న పోస్టులకు వెంటనే భర్తీ చేయాలనే డిమాండ్స్‌ను ప్రభుత్వం ముందు ఉంచారు. డ్రైవర్లకు ఉరితాడుగా మారిన మోటారు వెహికల్ చట్టాన్ని రద్దు చేయాలని, ఆప్కోస్‌ను కొనసాగించాలనే డిమాండ్లు ఉన్నాయి. ఇపిఎఫ్ కనీస పెన్షన్ రూ.9వేలు ఇవ్వాలని, మూసివేసిన పరిశ్రమలు తెరవాలని, పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి కల్పించాలని ట్రేడ్ యూనియన్లు డిమాండ్ చేస్తున్నాయి. విజయనగరం జిల్లా కేంద్రంతోపాటు అన్ని మండలాల్లోనూ సమ్మె సందర్భంగా నిరసన కార్యక్రమాలు జరగనున్నాయి.



యూరియా కోసం బలిజిపేట రైతు సేవా కేంద్రం వద్ద నిరసన తెలుపుతున్న రైతులు

ఎరువుల కోసం రైతుల ఆందోళన

ప్రజాశక్తి - బలిజిపేట

మండలంలోని చిలకలపల్లి గ్రామ రైతులు యూరియా కోసం రైతు సేవా కేంద్రం వద్ద ఆధార్ కార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రైతులు ఎ.కృపారావు, ఉమామహేశ్వరరావు, బి.వెంకటి, మురళి మాట్లాడుతూ రైతులకు, కౌలు రైతులకు యూరియా దొరకడం లేదని, రాజకీయ పలుకుబడి కలిగిన వారికే యూరియా ఇస్తున్నారు తప్ప సామాన్య రైతులకు, కౌలు రైతులకు ఇవ్వడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వ్యవసాయ శాఖ అధికారులు కలుగజేసుకొని యూరియా రైతులకు అందేలా చూడాలని రైతులు కోరారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో రైతులు పాల్గొన్నారు

మక్కువ : స్థానిక పిఎసిఎస్ వద్ద ఎరువుల కోసం రైతులు క్యూకట్టారు. మండలంలో ఎరువుల కొరత ఎక్కువగా ఉండడంతో ఎరువుల కోసం పడగాపులు కాస్తున్నారు. తక్షణమే అధికారులు స్పందించి మండలానికి సరిపడా ఎరువులను పంపిణీ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



ఎరువుల కోసం మక్కువ పిఎసిఎస్ వద్ద క్యూ కట్టిన రైతులు

సమ్మెను విజయవంతం చేయండి

ప్రజాశక్తి - సాలూరురూరల్

దేశంలో కార్మిక హక్కులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని, వీరిని రక్షించుకొనేందుకు ఈనెల 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జరుగుతుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బరావమ్మ అన్నారు. మండలంలోని బాగువలస, మామిడిపల్లిలో జీడిపిక్కల కార్మికులు, ఆశా వర్కర్లు, అసంఘటిత రంగంలో ఉన్న కార్మికులను కలుసుకొని సమ్మెపై ప్రచారం చేశారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె బుధవారం జరుగుతుందన్నారు. ఈ సమ్మెలో కార్మిక వర్గంతో పాటు అన్ని రంగాల వారు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్ వై నాయుడు, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు రమణమ్మ, త్రివేణి, రాజేశ్వరి, సిహెచ్‌డబ్ల్యు నాయకులు రమణమ్మ, మరియమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఎం.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సమ్మెను జయప్రదం కోరుతూ బైక్ ర్యాలీ

పార్వతీపురం టౌన్: ఈనెల 9 జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని పార్వతీపురం పట్టణంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి గొర్లి వెంకటరమణ, జిల్లా కార్యదర్శి బి.వి.రమణ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఈనెల 9న చేపట్టనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం ఉదయం 10 గంటలకు స్థానిక సుందరయ్య భవనం నుండి పాత బస్టాండ్ వరకు తలపెట్టే సమ్మె ర్యాలీలో కార్మికులంతా పాల్గొవాలని కోరారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బి. సూరిబాబు, రెడ్డి వేణు, ఎం.వెంకటరమణ, ఎన్.మల్లేష్, సి.హెచ్.సింహాచలం, తిరుపతి, రాజశేఖర్, డేవిడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సాలూరు : ఈనెల 9న జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సాలూరు పట్టణంలో బైక్ ర్యాలీ జరిగింది. బైక్ ర్యాలీని సిఐటియు పట్టణ నాయకులు రాముడు, శంకర్, గాంధీనగరం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు రవి, హరిబాబు, మధుమోహన్, కార్మికులు పాల్గొన్నారు.

కొమరాడ : సార్వత్రిక కార్మిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ వర్తక వ్యాపారస్తులకు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, గిరిజన, వ్యవసాయ కార్మిక సంఘాలు, సిఐటియు నాయకులు కొమరాడలో మంగళవారం కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు పి.శ్రీనునాయుడు, గిరిజన, వ్యవసాయ కార్మికసంఘం నాయకులు రామారావు, రెడ్డి శివున్నాయుడు, చెంబు వెంకటేశు సుబ్బారావు పాల్గొన్నారు.

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరావమ్మ



ఆశా, సిహెచ్‌డబ్ల్యునుద్దేశించి మాట్లాడుతున్న సుబ్బరావమ్మ

గరుగుబిల్లి: మండలంలోని వివిధ గ్రామాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు, రైస్ మిల్ కళాసీలు, గ్రీన్ అంబాసిడర్లు, ఆశా వర్కర్లు తదితర రంగాల కార్మికులలో సమ్మె జయప్రదానికి విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి బివి రమణ తెలిపారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు లిప్రసాద్, శ్రీను, గోపాల్, వెంకటలక్ష్మి, రేణుకలి తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ : జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ మంగళవారం నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ సిఐటియు మండల కార్యదర్శి కాదా రాము, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.

మక్కువ: సమ్మెలో మండలంలోని కార్మిక వర్గమంతా పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె.సుబ్బారావు అమ్మ పిలుపునిచ్చారు. సమ్మె సన్నాహక ప్రచారంలో భాగంగా మక్కువలో సిఐటియు నాయకులు కృష్ణ, దాలమ్మ, సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్వై నాయుడు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు వెంకటలక్ష్మి, సరస్వతి, కమల, గంగ, జానకి పాల్గొన్నారు.

కొమరాడ : సార్వత్రిక కార్మిక సమ్మె జయప్రదం చేయాలని కోరుతూ వర్తక వ్యాపారస్తులకు ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం, గిరిజన, వ్యవసాయ కార్మిక సంఘాలు, సిఐటియు నాయకులు కొమరాడలో మంగళవారం కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొల్లి సాంబమూర్తి, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర నాయకులు పి.శ్రీనునాయుడు, గిరిజన, వ్యవసాయ కార్మికసంఘం నాయకులు రామారావు, రెడ్డి శివున్నాయుడు, చెంబు వెంకటేశు సుబ్బారావు పాల్గొన్నారు.

గరుగుబిల్లి: మండలంలోని వివిధ గ్రామాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులు, రైస్ మిల్ కళాసీలు, గ్రీన్ అంబాసిడర్లు, ఆశా వర్కర్లు తదితర రంగాల కార్మికులలో సమ్మె జయప్రదానికి విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు సిఐటియు జిల్లా కార్యదర్శి బివి రమణ తెలిపారు. కార్యక్రమంలో వివిధ ప్రజాసంఘాల నాయకులు లిప్రసాద్, శ్రీను, గోపాల్, వెంకటలక్ష్మి, రేణుకలి తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ : జులై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో ఆటో ర్యాలీ మంగళవారం నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్షులు దావాల రమణారావు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ సిఐటియు మండల కార్యదర్శి కాదా రాము, ఆటోడ్రైవర్లు పాల్గొన్నారు.



సమ్మె విజయవంతం చేయాలని కోరుతూ సాలూరులో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

ఎరువుల కొరత లేదు : కలెక్టర్

ప్రజాశక్తి - పార్వతీపురం

జిల్లాలో ఎరువుల కొరత లేదని కలెక్టర్ ఎ శ్యామ్ ప్రసాద్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్‌లో పాథమిక రంగాల శాఖలతో ఆయన సమీక్షించారు. జూలై చివరి నాటికి జిల్లాలో దాదాపు 21,542 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమవుతాయని అంచనా వేయగా, ఇప్పటి వరకు 19,357 మెట్రిక్ టన్నులు వచ్చాయని వాటిని పంపిణీ చేశామని తెలిపారు. జిల్లాలో ప్రారంభ నిల్వతో సహా 8,920 మెట్రిక్ టన్నులు లభ్యత ఉందన్నారు. అందుబాటులో ఉన్న నిల్వల్లో 3563 మెట్రిక్ టన్నుల యూరియా, 2293 మెట్రిక్ టన్నుల డిఎపి, 1501 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్, 570 మెట్రిక్ టన్నుల పొటాష్, 990 మెట్రిక్ టన్నుల సూపర్ ఫాస్పేట్ ఉన్నాయన్నారు. కొద్ది రోజుల్లో 5 వేల టన్నుల యూరియా, 3 వేల టన్నుల డిఎపి వస్తుందని ఆయన చెప్పారు. రైతులు అధిక ఎరువులు వాడవద్దని, వ్యవసాయ అధికారుల సలహాలు పాటించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అక్రమాలు జరిగితే వారిపై చర్యలు తీసుకోవాలని, అవసరమైతే దుకాణాన్ని సీజ్ చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అధిక ధరల వసూళ్లు, ఎరువుల కొరత సృష్టించకూడదనిన్నారు. ఎరువుల వాడకం, ఎరువుల ధర, ఎరువుల బ్లాక్ మార్కెటింగ్‌పై రైతులతో అవగాహన శిబిరాలు నిర్వహించాలన్నారు.

జిల్లాలో యుద్ధప్రాతిపదికన సీసీఆర్ కార్డులు పంపిణీ జరగాలని కలెక్టర్ పేర్కొన్నారు. సొంత భూమిలేని కౌలు రైతులందరికీ కౌలు గుర్తింపు కార్డులు అందించాలని తెలిపారు. ఖరీఫ్ , రబీ సీజన్లకు సంబంధించి కౌలు రైతులకు ప్రభుత్వ పథకాలు అందాలంటే రెవిన్యూ శాఖ జారీచేసి కౌలు గుర్తింపు కార్డు తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. నిర్లక్ష్యం వహిస్తే చూస్తూ ఊరుకోబోమని అన్నారు. పశు సంవర్ధక శాఖ ద్వారా గొర్రె పిల్లల పెంపకం యూనిట్లు స్థాపించేలా, 100 ఎకరాల్లో సెరికల్చర్ చేపట్టేలా పట్టు పరిశ్రమ శాఖ చర్యలు తీసుకోవాలని, మత్స్య పరిశ్రమ, పట్టు పరిశ్రమ మరించి వద్ధి సాధించాలని కలెక్టర్ సూచించారు.

శత శాతం రాయితీతో బిందు, తుంపర్ల సేద్య పరికరాలు అందించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి కె. రాబర్ట్ పాల్, జిల్లా పశు సంవర్ధక శాఖాధికారి డా. ఎస్.మన్మధరావు, జిల్లా పట్టు పరిశ్రమ అధికారి ఎ.వి.సాల్మాన్ రాజు, మత్స్య అభివద్ధి అధికారి యు.చాందిని, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయశాఖ ప్రచురించిన బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

అద్దె బస్సు డ్రైవర్ల మెరుపు సమ్మె

అధికారుల హామీతో ఆందోళన విరమణ

ప్రజాశక్తి - పార్వతీపురం

స్థానిక ఆర్టీసీ డిపోలో అద్దె బస్సు డ్రైవర్లు మంగళవారం ఉదయం మెరుపు సమ్మె చేశారు. వేతన ఒప్పందానికి చర్చలు జరుగుతున్న క్రమంలో సంఘం నాయకులపై అక్రమ కేసులు బనాయింపు, డ్రైవర్ల తొలగింపులకు పాల్పడిన యజమానుల వైఖరికి నిరసనగా సిఐటియు ఆధ్వర్యాన కార్మికులు మెరుపు సమ్మెకు దిగడంతో ఆర్టీసీ అద్దె బస్సులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. కార్మికుల పోరాటానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కె. సుబ్బారావమ్మ మద్దతు ప్రకటించారు. సమస్యలు పరిష్కారమయ్యేంత వరకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. మూడు గంటల తర్వాత డిపో మేనేజర్, సిఐటియు నాయకులు, బస్సు యజమానుల సంఘం నాయకులతో జరిపిన చర్చల్లో తొలగించిన వారిని తీసుకోడానికి, తప్పుడు కేసులు ఎత్తివేతకు అంగీకారం తెలిపారు. దీంతో ఆందోళన విరమించిన డ్రైవర్లు విధులకు హాజరయ్యారు. వేతన ఒప్పందంపై ఈనెల 15 లోపు చర్చించి పరిష్కరించుకోవడానికి అంగీకరించారు. అద్దె బస్సుల్లో పనిచేస్తున్న 70 మంది డ్రైవర్లు, వారి నాయకులు మాట్లాడుతూ అద్దె బస్సు యజమానులు, ఆర్టీసీ అధికారులు తొలగింపులు, వేధింపులు ఆపి సానుకూలంగా స్పందించాలని డిమాండ్ చేశారు. అద్దె బస్సు డ్రైవర్ల న్యాయమైన సమస్యలు ఈనెల 15లోపు చర్చించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో డిపో యూనియన్ ప్రెసిడెంట్ కెవి చారి, సెక్రటరీ పిడి ప్రసాద్, ఏ అశోకు, సీనియర్ నాయకులు వీడి ప్రసాదు, సునీల్, వివి రమణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై.మన్మధరావు, ఉపాధ్యక్షులు రెడ్డి వేణు, కార్యదర్శి బివి వెంకటరమణ, కోశాధికారి గొర్లె వెంకటరమణ పాల్గొన్నారు.



డిఎంతో చర్చిస్తున్న సిఐటియు నాయకులు

సరిహద్దులో నిఘా కట్టుదిట్టం : ఎఎస్‌పి

ప్రజాశక్తి - కొమరాడ

ఆంధ్రా - ఒడిస్సా సరిహద్దు ప్రాంతమైన కూనేరు చెక్ పోస్ట్ వద్ద నిఘా మరింత కొట్టుదిట్టంగా ఉండాలని ఎఎస్పీ అంకిత సురానా అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆకస్మికంగా తనిఖీ చేపట్టి, రికార్డులను పరిశీలించారు. పెండింగ్ ఉన్న పలు కేసులు వివరాలను ఆరా తీశారు. అనంతరం ఎఒబి సరిహద్దు ప్రాంతమైన కూనేరు చెక్పోస్ట్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్రా - ఒడిస్సా ప్రధాన రహదారైనా ఈ పోస్ట్ వద్ద 24 గంటలు పోలీసు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. ముఖ్యంగా మత్తు పదార్థాలైన గంజాయి, మద్యం వంటి అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఒడిశా నుంచి వస్తున్న ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాకే ఆంధ్రాలోకి విడిచి పెట్టాలని ఆదేశించారు. ఎవరైనా అనుమానత వ్యక్తులు సంచరిస్తే తక్షణమే వారిని అదుపులోకి తీసుకొని విచారణ చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు చెక్ పోస్ట్ వద్ద నమోదైన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో స్థానిక ఎస్సై కె.నీలకంఠం, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

ఘనంగా వైఎస్ జయంతి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం


కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు జిల్లాలో మంగళవారం ఘనంగా జరిగింది. ఇందులో భాగంగా నిర్వహించారు. జియమ్మ వలస మండలం పెదమేరంగి జంక్షన్‌లో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి వైసిపి మన్యం జిల్లా అధ్యక్షులు శత్రుచర్ల పరిక్షిత్‌రాజు పూలమాలవేసి, కేక్‌కట్ చేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శశికళ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే గుమ్మలక్ష్మీపురం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో గల వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఎంపిపి కె.దీనమయ్య కేక్ కట్ చేశారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పంచిపెట్టారు. కార్యక్రమంలో సర్పంచి బి.గౌరీశంకర్రావు, వైస్ ఎంపిపి నిమ్మక శేఖర్, జడ్పిటిసి రాధిక, నాయకులు జి.గిరిబాబు, నిమ్మక గోపాల్, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే జోగారావు

కురుపాం : స్థానిక రావాడ జంక్షన్ వద్ద గల వైయస్సార్ విగ్రహానికి జెడ్‌పిటిసి సభ్యులు జి.సుజాత, జిల్లా కో ఆప్షన్ సభ్యులు షేక్ నిషార్, మండల కన్వీనర్ ఐ.గౌరీశంకర్ పాలాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, రొట్టె, పాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జి.సుజాత, ఉపసర్పంచ్ షేక్ ఆదిల్, రాష్ట్ర వైసీపీ మైనార్టీ సంయుక్త కార్యదర్శి షేక్ నూరుల్లా, ఎంపిటిసిలు వి.బంగారనాయుడు, స్వామియోజులు, జి.సంతోషిని, సర్పంచులు హెచ్.నాగేశ్వరరావు బి.మిన్నారావు, వైసిపి నాయకులు ఐ.రామకృష్ణ, జి.విజయ్, ఆకుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పార్వతీపురం : వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతిని మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆధ్వర్యాన స్థానిక ఆర్‌టిసి కూడలి వద్ద గల వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్లు, మూడు మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు, కౌన్సిలర్ సభ్యులు, పార్టీ ప్రతినిదులు, ప్రధాన కార్యదర్శిలు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద పాల్గొని జననేతకు నివాళులు అర్పించారు.



వైఎస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న పరీక్షిత్‌రాజు

పాలకొండ : స్థానిక చెక్‌పోస్ట్ సెంటర్ వద్ద వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే వి.కళావతి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో మండల, పట్టణ వైసిపి కన్వీనర్లు కనపాక సూర్య ప్రకాష్, వెలమల మన్మధ రావు, వీరఘట్టం ఎంపిపి డి.వెంకటరమణ, నాయకులు దుప్పడ పాపినాయుడు, నీలాపు శ్రీనివాసరావు, కడగల రమణ, బాసర కాంతారావు, కె.విజయ్ కుమార్, తూముల లక్ష్మణరావు, పల్లా భాను తదితరులు ఉన్నారు.

మక్కువ: మండల వైసిపి అధ్యక్షులు ఎం.రంగు నాయుడు ఆధ్వర్యంలో వైస్ జయంతోత్సవాలు జరిగాయి. ఈ జడ్పిటిసి సభ్యులు ఎం.శ్రీనివాసరావు, మండలంలోని 21 పంచాయతీల ప్రజా ప్రతినిధులు వైసీపీ గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కొమరాడ : మండలంలోని రాజ్యలక్ష్మిపురంలో వైఎస్ విగ్రహానికి మండల వైసిపి అధ్యక్షులు నంగిరెడ్డి శరత్‌బాబు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

రక్తహీనత పట్ల అప్రమత్తం : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

రక్తహీనతల సమస్యలపై వైద్య సిబ్బంది పూర్తి అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్ భాస్కరరావు వైద్య సిబ్బందిని ఆదేశించారు. జియమ్మవలస మండలంలో రావాడ రామభద్రపురం పిహెచ్‌సిలో ఆశాడేను సందర్శించారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సదుపాయాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆశా వర్కర్లు వైద్య సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి రక్తహీనతల సమస్యలపై ప్రతి ఒక్కరూ నివారణ దిశగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ముఖ్యంగా గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికలపై దృష్టి సారించాలని, రక్తహీనత ఉన్న వారిని గుర్తించి వారికి తగిన మందులు ఇచ్చి బలవర్ధకమైన ఆహారం తీసుకునేలా చేయాలని అన్నారు. ప్రస్తుతం వర్షాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న తరుణంలో జ్వరాలు రాకుండా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. మలేరియాకు సంబంధించిన మందులను సిద్ధంగా ఉంచుకోవాలని అన్నారు. అంతేకాకుండా షుగర్, బిపి మొదలైన వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రతిరోజూ చికిత్స అందించే దిశగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి సిహెచ్ శంకరరావు, వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులను పరిశీలించిన విజిలెన్స్ అధికారులు

ప్రజాశక్తి - కురుపాం

మండలంలోని మొండెంఖల్‌లో నిర్మాణంలో ఉన్న గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల భవన నిర్మాణ పనులను విజిలెన్స్ డిఇ సత్యనారాయణ మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరుగుతున్నదీ లేనిదీ తనిఖీ చేసి నాణ్యత పరీక్షలు చేశామని, పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ సిబ్బంది సిబ్బంది పాల్గొన్నారు.


ఎమ్మెల్యే జగదీశ్వరికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పుట్టినరోజు వేడుకలు గుమ్మలక్ష్మీపురంలో మంగళవారం ఘనంగా జరిగాయి. సోమవారం రాత్రి క్యాంపు కార్యాలయం వద్ద నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించి బాణాసంచా కాల్చి సందడి చేశారు. మంగళవారం ఉదయం బిఎస్ఆర్ కళ్యాణమండపంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి పుట్టినరోజు వేడుకలకు పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వైరిచర్ల వీరేష్ దేవ్, అరకు పార్లమెంట్ అధికార ప్రతినిధి డొంకాడ రామకృష్ణ, కురుపాం ఎఎంసి చైర్మన్ కడ్రక కళావతి, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి బిడ్డిక పద్మావతి, ట్రైకార్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య, మండల కన్వీనర్ అడ్డాకుల నరేష్, మాజీ కన్వీనర్ పాడి సుదర్శన్ రావు, తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, గుమ్మలక్ష్మీపురం ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ఐదు మండలాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

వన్ స్టాప్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి - పార్వతీపురం

మన్యం జిల్లా కేంద్రంలో వున్న వన్ స్టాప్ సెంటర్‌ను మంగళవారంకలెక్టర్ శ్యాం ప్రసాద్ పరిశీలించారు. రికార్డులు తనిఖీ చేశారు. వన్ స్టాప్ సెంటర్ అందిస్తున్న సేవల గురించి తెలుసుకొని సంబంధిత రికార్డులను పరిశీలించారు. భార్యాభర్తలు గొడవలను పరిష్కరించడానికి తగిన పరిష్కార పద్ధతులను ఉపయోగించి వాళ్లను కలిపేలా చేయాలని ఆదేశించారు. ఇప్పటివరకు అందించిన సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కొత్తగా భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని కూడా సందర్శించారు. వెంటనే నిర్మాణ పనులు ప్రారంభం చేయాలని ఆదేశించారు.

ఆసుపత్రిలోనే ప్రసవాలు జరగాలి

ప్రజాశక్తి - సీతానగరం

ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసవాలు జరగాలని వైద్యాధికారి పి.పావని అన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఆశాడే సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో గర్భిణీలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ప్రతినెల గర్భిణీలు వేయించుకోవాల్సిన టీకాలు, తీసుకోవాల్సిన పౌష్టిక ఆహారాన్ని, వివిధ అంశాలను వివరించారు. ప్రభుత్వాసుపత్రిలోనే ప్రసారాలు పెరిగేలా ఆశా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అలాగే పెదంకలాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమావేశం జరిగింది. కార్యక్రమంలో వైద్యాధికారి రమ్య సాయి, హెచ్‌డి వరలక్ష్మి, యుడిసి మురళి, సిఇఒ ఎస్‌వి రమణ, విఒ జి.సూర్యనారాయణ, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

ప్రజాశక్తి - సీతంపేట



ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే రెవెన్యూ సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామని తహశీల్దార్ డి.శ్రీకన్య అన్నారు. మంగళవారం ఆమె తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు అదుబాటులో ఉంటూ, విద్యార్థులకు సంబంధించిన ధ్రువపత్రాలు సకాలంలో అందజేస్తామన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇస్తామని, భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. అనంతరం తహశీల్దార్ ఐటిడిఎ పిఒ యశ్వంత్ కుమార్ రెడ్డిను మర్యాదపూర్వకంగా కలిశారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రంలోని మధ్య వీధిలో బూత్ నెంబర్ 74లో మండల టిడిపి అధ్యక్షులు అడ్డాకుల నరేష్ ఆధ్వర్యంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. టిడిపి నాయకులు, గ్రామస్తులు ఆమెకు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంచుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు డొంకాడ రామకృష్ణ, బొంగు సురేష్, కోలా రంజిత్ కుమార్, మాజీ ఎంపిటిసి ప్రసాద్, యూనిట్ ఇన్చార్జ్ మహేశ్వర చిన్న, బూత్ ఇంచార్జ్ రామారావు, జగన్నాథం, కష్ణ,రాజేష్, మన్మధ, మౌళి, లక్ష్మి, శశికళ, బాలు, మద్ది దొరబాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెత్త సేకరణను పరిశీలించిన ఎంపిడిఒ

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని ఆర్.వెంకంపేటలో ఇంటింటి చెత్త సేకరణను ఎంపిడిఒ ఎంఎస్ఎల్ఎన్ ప్రసాద్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్ ప్రతి ఇంటి వద్దకు వెళ్లి చెత్త సేకరించి, తడి, పొడి చెత్తను వేరు చేయాలన్నారు.మంచినీటి ట్యాంకులను పరిశీలించి అక్కడ వాటర్ ట్యాంక్‌లో బ్లీచింగ్ కలిపి సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్త తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి కెకె కుమార్ వర్మ, సర్పంచ్ పెంట లక్ష్మి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు, క్రాప్ మిత్రులు పాల్గొన్నారు

నేడు పిఆర్ మినిస్టీరియల్ సిబ్బంది అసోసియేషన్ ఎన్నికలు

ప్రజాశక్తి - కురుపాం

కురుపాం యూనిట్‌లో పనిచేయుచున్న ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ మినిస్టీరియల్ సిబ్బందికి సంబంధించిన ఎన్నికలు బుధవారం సాయంత్రం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద జరుగుతున్నట్లు ఎంపిడిఒ కార్యాలయ ఎఒ బివి నాగభూషణరావు మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురుపాం, జియమ్మవలస, గుమ్మలక్ష్మీపురం ఎంపిడిఒ కార్యాలయాల్లో పనిచేస్తున్న సిబ్బంది, జిల్లా పరిషత్ పాఠశాలల్లో పనిచేస్తున్న జూనియర్ సహాయకులు, రికార్డ్స్ అసిస్టెంట్, ల్యాబ్ అసిస్టెంట్లు అంతా ఎన్నికల్లో పాల్గొవాలని కోరారు.

తోటవలసలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - పాచిపెంట

మండలంలోని మిర్తివలస పంచాయితీ తోటవలసలో మండల టిడిపి అధ్యక్షులు గూడెపు యుగంధర్ ఆధ్వర్యంలో మంగళవారం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ ముఖీ సూర్యనారాయణ, సర్పంచ్ కొత్తల సత్యవతి, మతల బలరాం, కొత్తల పోలినాయుడు, పూసర్ల నర్సింగరావు, రఘుపాత్రుని తవిటినాయుడు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి వితరణ

ప్రజాశక్తి - బలిజిపేట

పాఠశాల సమస్యలపై ఇటీవల పార్వతీపురం కలెక్టరేట్ కార్యాలయం ధర్నాకు వెళ్లి తిరిగి పెదపెంకి వస్తున్నప్పుడు జరిగిన ఆటో ప్రమాదంలో రెండు కాళ్లు విరిగి పోయిన పెదపెంకికి చెందిన జి.చిన్నప్పన్న కుటుంబానికి నేతాజీ గ్రంథాలయ వ్యవస్థాపకులు ఈర్ల సంజీవనాయుడు తన మిత్రులు నుంచి రూ.19వేలు సేకరించి మంగళవారం అందజేశారు. ఇలా ఆపదలో ఉన్నప్పుడు చెరో సహాయం చేయడం మంచి పరిణామమని ఆయన తెలిపారు. ఈ కుటుంబం కోసం డబ్బులు పంపిన ప్రతి ఒక్కరికీ సంజీవ నాయుడు ధన్యవాదాలు తెలిపారు

ఉద్యాన పంటలతో అదనపు లబ్ధి : కలెక్టర్

ప్రజాశక్తి - గరుగుబిల్లి

ఉద్యాన పంటలతో మహిళలకు అదనపు లబ్ధి చేకూరనుందని కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ పేర్కొన్నారు. అలాగే పచ్చదనాన్ని పెంపొందించడం వల్ల పర్యావరణాన్ని కూడా కాపాడిన వారవుతారని తెలిపారు. పండ్ల తోటల మొక్కలు నాటే కార్యక్రమం మండలంలోని ఉల్లిభద్రలో డ్వామా ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో కలెక్టర్ మొక్కలను నాటారు. అనంతరం మాట్లాడుతూ పండ్ల తోటల మొక్కలను వేసుకోవడం వల్ల రానున్న రెండు, మూడేళ్లలో పండ్ల ద్వారా అధిక ఆదాయం లభించనుందన్నారు. వీటివల్ల మహిళలు మరింత ఆర్థిక వృద్ధి చెందాలన్నదే తన తపన అని, అందుకోసమే వీటిని ఎస్‌హెచ్‌జి మహిళలకు అప్పగించినట్లు కలెక్టర్ వివరించారు. కార్యక్రమంలో డ్వామా పీడీ కె.రామచంద్రరావు, డాక్టర్ వైఎస్సార్ ఉద్యానవన కళాశాల అసిస్టెంట్ డీన్ ఆర్.రాజేశ్వరి, జిల్లా ఉద్యానవన అధికారులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

సీతంపేట : నియోజకవర్గంలో 1150 ఎకరాల్లో మొక్కలు నాటుతున్నట్లు ఐటిడిఎ పిఒ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం లోవగూడలో మొక్కలు నాటే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు పెంచడంతో పాటు వాటిని సంరక్షించాలన్నారు. లబ్ధిదారులకు మూడేళ్ల పాటు మొక్కల పెంపకంలో ప్రభుత్వం సహాయం చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎపిఒ జి.చిన్నబాబు, ఎపిడి శ్రీహరిరావు, ఎపిఒ సాగర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కొమరాడ: మండలంలోని మాదిలింగిలో కాపు కార్పొరేషన్ డైరెక్టర్, మండల టిడిపి అధ్యక్షులు సేనపతి శేఖర్ పాత్రుడు కొబ్బరి మొక్కలను నాటారు. పర్యావరణాన్ని భవిష్యత్తు తరాలకు కాపాడాలంటే ప్రతి ఒక్కరూ ఒక్కొక్క మొక్క నాటాలని కోరారు. కార్యక్రమంలో ఎపిఒ భాను, సర్పంచ్ కళావతి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న ఎఎంసి చైర్మన్ సూర్యనారాయణ

పాలకొండ : మండలంలోని టిడి పారాపురం గ్రామంలో చెరువు గట్టుపై టిడిపి రాష్ట్ర కార్యదర్శి కర్నేన అప్పలనాయుడు మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపిపి ప్రతినిధి బొమ్మాళి సుధాకరరావు, వైస్ ఎంపిపి వాకమూడి అనిల్, ఎంపిడిఒ విజయ రంగారావు, మండల టిడిపి నాయకులు జాడ శ్రీధర్, కర్నేన యోగిత, వారాడ సత్యంనాయుడు, జనసేన నాయకులు మిడితాన ప్రసాద్, ఎపిఒ ఈశ్వరమ్మ సిబ్బంది పాల్గొన్నారు.

పాచిపెంట : మండలంలోని మిర్తివలస పంచాయితీ తోటవలస సమీపాన ఈతల చెరువు గట్లుపై ఎఎంసి చైర్మన్ ముఖీ సూర్యనారాయణ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎంపిడిఒ బివిజె పాత్రో, సర్పంచ్ కొత్తల సత్యవతి, మండల టిడిపి అధ్యక్షులు గూడెపు యుగంధర్, మతల బలరాం, కొత్తల పోలినాయుడు, పూసర్ల నర్సింగరావు, ఎపిఒ నాగలక్ష్మి పాల్గొన్నారు.

సీతానగరం: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వనం - మనం కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో ఎంఎస్ ఎన్ఎల్ ప్రసాద్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఎపిఒ పి.బాలకృష్ణ, కాలేజీ ప్రిన్సిపల్ నాయుడు, ఇసి సోమేశ్వరరావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డుపై గోతులు పూడ్చాలని 11న రాస్తారోకో

ప్రజాశక్తి - కొమరాడ

మండలంలోని అంతరాష్ట్ర రోడ్డుపై ఏర్పడ్డ గోతులను పూడ్చాలంటూ ఈనెల 11న రాస్తారోకో చేపట్టనున్నట్టు సిపిఎం పార్టీ నాయకులు కొల్లి సాంబమూర్తి తెలిపారు. మంగళవారం వాహనదారులతో కలిసి ప్రజాసంఘాల నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం నుంచి కూనేరు మీదుగా మూడు రాష్ట్రాలకు వెళ్లే రోడ్డు వర్షాకాలం వస్తే ఎక్కడికక్కడ గోతుల్లో వాహనాలు దిగిపోయి గంటల కొద్దీ ట్రాఫిక్ జామ్ అయ్యే పరిస్థితి ఉందన్నారు. ఈ మార్గంలో సోమవారం సుమారు 18 గంటల పాటు సొళ్ల పదం దేవాలయం వద్ద పెద్ద గోతిలో మూడు లారీలు దిగి పోవడంతో ట్రాఫిక్ జామ్ అయ్యిందన్నారు. ప్రతి రోజూ ఇదే పరిస్థితి అన్నారు. ఇంత జరుగుతున్నా పాలకులు గానీ, అధికారులు గానీ పట్టించుకోకపోవడం దారుణమన్నారు. దీతో ఈనెల 11న కోటిపాం బ్రిడ్జి వద్ద ప్రయాణికులు, వాహనచోదకులతో కలిసి రాస్తారోకో చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు రామారావు, అప్పారావు, లక్ష్మణరావు, చెంబు రామారావు, చెన్నారావు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలని డిప్యూటీ డిఎంహెచ్ఒ కెవిఎస్ పద్మావతి వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని రేగిడి, దుడ్డుఖల్లు పిహెచ్‌సిలను మంగళవారం ఆమె ఆకస్మికంగా సందర్శించారు. పిహెచ్‌సిల్లో రోజువారి ఒపి, రోగులకు అందుతున్న సేవలు, సిబ్బంది పనితీరుపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్రమంగా చేయాలని, అబా ఐడి క్రియేట్ చేయాలని సూచించారు. అలాగే ప్రతి ఇంటింటికీ వెళ్లి మలేరియా పరీక్షలు చేయించాలని, పాజిటివ్ వచ్చిన వారికి ప్రతిరోజు మందులు తీసుకొనేలా చూడాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు సికిల్ సెల్ ఎనీమియా పరీక్షలు చేయాలని, పాజిటివ్ వచ్చిన పిల్లలకు ప్రతినెలా రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్, డాక్టర్ స్వాతి, డాక్టర్ శంకర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎంఆర్‌పికే ఎరువులు అందాలి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి -భామిని

ప్రైవేట్ ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే రైతులకు ఎరువులు అందేలా చూడాలని స్థానిక ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ అన్నారు. భామిని లో రైతులు, వివిధ శాఖల అధికారులతో మంగళవారం సదస్సు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకు శ్రమిస్తుందని, ఆ దిశగా వ్యవసాయ శాఖ అధికారులు కూడా పనిచేయాలని అన్నారు. ఖరీఫ్ ప్రారంభమైన కూడా రైతు సేవ కేంద్రాల్లో, పిఎసిఎస్‌ల్లో ఎరువులు అందుబాటులో లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఇండెంట్ పెట్టి రైతు సేవా కేంద్రాల్లో ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలని వ్యవసాయ అధికారిని సూచించారు. వితంతువు పెన్షన్ సంబంధించి పూర్తి డేటా సచివాలయంలో ఉండాలని తెలిపారు. భామిని ఎస్ డబ్ల్యూ పిసి నిర్మాణానికి భవనం మంజూరయ్యేలా చూడాలని భామిని పంచాయతీ కార్యదర్శి తెలిపారు. అనంతరం వివిధ శాఖలతో సమస్యలపై చర్చలు జరిపి క్షేత్రస్థాయిలో సమస్యల పరికరానికి త్వరగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి భూపతి ఆనందరావు, టిడిపి సభ్యులు బిడ్డిక ప్రసాద్, కోరాడ రాజేష్, గురిబిల్లి లక్ష్మిపాతి, కొల్ల మధు, నిమ్మల మురళి, సర్పంచ్ లోపింటి రాజేష్, కోరాడ రవణ, తహశీల్దార్, పంచాయతీ కార్యదర్శులు, భామిని సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణంలో చోరీ

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

పట్టణంలో ప్రధాన రహదారి పక్కనే ఉన్న చెరువుగట్టు వీధిలో చోరీ జరిగినట్లు పట్టణ పోలీసులకు బాధిత వ్యక్తి పి.చంటి ఫిర్యాదు చేశారు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మంగళవారం మధ్యాహ్నం ఇంటికి వెళ్లి తాళం తీసినప్పుడు ఇంటిలో ఉన్న బీరువాలు తెరిచి చిందర వందరగా పడి ఉన్నాయి. రూ.12 వేలు నగదు, 5 తులాల బంగారం అపహరణకు గురైనట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి వెళ్లి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మాదకద్రవ్యాలు అమ్మితే కఠిన చర్యలు

ప్రజాశక్తి - కురుపాం

పాఠశాల పరిసర ప్రాంతాల్లో మాదకద్రవ్యాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎల్విన్ పేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.హరి హెచ్చరించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పరిసర ప్రాంతాల్లో గల కిరాణి షాపులను తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా సిగరెట్లు, పొగాకు పాన్ పరాక్ అమ్మిన ఏడు షాపులకు ఒక్కొక్క షాపుకు రూ.200 చొప్పున జరిమానా విధించారు. కార్యక్రమంలో వీఆర్వో మహేంద్ర విఆర్ఏ జి.ఈశ్వరరావు, పోలీసులు పాల్గొన్నారు.

సీతానగరం : మండలంలోని జోగింపేట ఎపిటిడబ్ల్యూఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్, కస్తూరిబా బాలికల ఉన్నత పాఠశాల, కళాశాల, బిసి వెల్ఫేర్ హాస్టల్‌కు దగ్గరలో ఉన్న 100 గజాల పరిధిలో గల అన్ని దుకాణాలను ఎస్సై ఎం.రాజేష్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. ఈ షాపులను తనిఖీ చేయగా దుకాణాల్లో పొగాకు ఉత్పత్తికారకాలు ఉండడంతో రూ.200 చొప్పున అపరాధ రుసుం విధించారు. కార్యక్రమంలో విఆర్ఒలు పి.కుమారస్వామి, ఎం.శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది శ్రీనివాసరావు, తిరుపతినాయుడు పాల్గొన్నారు.

పాలకొండ: పాఠశాలలు, కాలేజీలు ఆవరణంలో మత్తు పదార్థాలు, సిగరెట్, ఖైనీ, గుట్కా, గంజాయి అమ్మితే కఠిన చర్యలు తప్పవని డిఎస్‌పి రాంబాబు హెచ్చరించారు. స్థానిక మెయిన్ రోడ్డు ఆవరణంలో గల బాలుర స్కూల్ సమీపంలో షాపుల్లోకి వెళ్లి మాదక ద్రవ్యాలు అమ్ముతున్నారాని అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో ఎస్సై ప్రయోగమూర్తి, కానిస్టేబుల్స్ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


షాపులను తనిఖీ చేస్తున్న పాలకొండ డిఎస్‌పి రాంబాబు

పార్వతీపురంటౌన్ : పట్టణంలో పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల పరిసర ప్రాంతాలలో ఉన్న దుకాణాలలో పట్టణ సిఐ మురళీధర్, ఎస్ఐ గోవింద, పోలీస్ సిబ్బందితో కలిసి సోదా లు నిర్వహించారు. పొగాకు ఉత్పత్తులు అమ్మిన పలు దుకాణాలకు రూ.200 రూపాయలు చేశారు. పాఠశాలల పరిధిలో ఉన్న ఏ షాప్ యజమానులు కూడా పొగాకు ఉత్పత్తులు విక్రయించవద్దని హెచ్చరించారు అన్నారు.

గుమ్మలక్ష్మీపురం : మండలంలోని ఎల్విన్‌పేటలో పాఠశాలలకు సమీపంలో ఉన్న షాపులను ఎస్ఐ బిడ్డిక శివప్రసాద్ తనిఖీ చేశారు. విద్యార్థులు చదువుతున్న చోట నిషేధిత, మత్తు పదార్థాలు అమ్మకాలు చేపట్టరాదన్నారు.

బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్.

బాబు షూరిటీ మోసం గ్యారంటీ - చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకు తెస్తూ నియోజకవర్గ స్థాయి కార్యక్రమాన్ని వైసిపి శ్రేణుల సమక్షంలో క్యూఆర్ కోడ్ ద్వారా డాక్యుమెంట్ రిలీజ్ చేశారు. పార్వతీపురం నియోజకవర్గ వైసిపి విస్తృత స్థాయి సమావేశం మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు అధ్యక్షతన మంగళవారం పట్టణంలో ఉన్న ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ డాక్యుమెంట్లో చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన బాండ్లు గురించి, గత జగనన్న ప్రభుత్వం నాటి పథకాలు ఎలా ఎగరగొడుతున్నారని, చంద్రబాబు మోసాల వల్ల ప్రజలకు కలిగిన నష్టం ఎంత అన్నది నియోజకవర్గ ప్రజలు అందరికీ వివరించాలని మాజీ ఎమ్మెల్యే జోగారావు అన్నారు. రాష్ట్ర వైసిపి కార్యదర్శి తూర్పు కాపు కార్పొరేషన్ మాజీ చైర్మన్ మామిడి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు చేస్తున్న మోసాలను తెలియజేయడమే కాకుండా ఇస్తామన్నా సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చకుండా ఎలా ప్రజలను మోసం చేస్తున్నారన్న విషయాన్ని ఈ కార్యక్రమం ద్వారా ప్రచారం నిర్వహిస్తామన్నారు. జిల్లా వైసిపి అధ్యక్షులు పరీక్షిత్తు రాజు మాట్లాడుతూ ఈనెల 12 నుంచి 20లోపు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త ఆధ్వర్యంలో - మండల, పురపాలక సంఘం స్థాయిలో విస్తత సమావేశంలు నిర్వహణ చేపట్టాలన్నారు. అనంతరం గ్రామ, వార్డు స్థాయిలో కార్యక్రమం నిర్వహణను సమన్వయం చేఉకోవాలన్నారు. గ్రామం, వార్డులో ఎంపిక చేసిన ప్రాంతంలో రచ్చ బండ మాదిరిగా కుర్చీలు వేసుకుని, ప్రజలకు వివరించేలా చేయాలని కేడర్ కు దిశానిర్దేశం చేశారు. సమావేశంలో నియోజకవర్గ పరిధిలో గల మూడు మండలాల వైసిపి అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, ఎంపిపిలు, జెడ్‌పిటిసి సభ్యులు, సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, పార్టీ వివిధ అనుబంధ విభాగాల హోదాల్లో గల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సంయుక్త కార్యదర్శులు, కార్యదర్శులు, సీనియర్ నాయకులు, వార్డుల ఇన్‌ఛార్జీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

డాక్యుమెంట్ విడుదల

గ్రామాల్లో ఎన్‌సిడి బృందం సర్వే

ప్రజాశక్తి - గరుగుబిల్లి

జిల్లాలో అసంక్రమిక వ్యాధుల సర్వేను రిమ్స్ వైద్య కళాశాల ఎస్.పిఎం విభాగం వైద్య బృందం పరిశీలించనుందని జిల్లా ఎన్సీడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి .జగన్ మోహనరావు వెల్లడించారు. ఈ మేరకు ఉల్లిబద్రలో వైద్య బృందం చేపడుతున్న సర్వే మంగళవారం ఆయన పర్యవేక్షణ చేశారు. శ్రీకాకుళం రిమ్స్ వైద్య కళాశాల ఎస్పిఎం విభాగం అసోషియేట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.మనోజ్ తన వైద్య బృందంతో కలిసి గ్రామంలో జరిగిన సర్వే నైపుణ్యత ప్రమాణాలను పరిశీలించారు. గ్రామంలో పలువురికి అసంక్రమిత వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఆ నివేదికలను వైద్య బందం పరిశీలించారు. గ్రామంలో మూడు రోజుల వరకు సర్వే పరిశీలిస్తారని తెలిపారు. అనంతరం డాక్టర్ జగన్మోహన్‌రావు స్థానిక పిహెచ్‌సిలో నిర్వహించిన ఆశాడే కార్యక్రమంలో పాల్గొని గ్రామాల్లో వైద్య సేవల తీరుపై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. సంతోష్ కుమార్, ఎస్పిఎం విభాగం వైద్యులు,ఆరోగ్య పర్యవేక్షకులు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


శిక్షణలో మాట్లాడుతున్న ఎంపిడిఒ

శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి - కురుపాం

పంచాయతీల అభివృద్ధి సుస్థిర పాలనకు ఇస్తున్న శిక్షణను సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ జె.ఉమామహేశ్వరి అన్నారు. మంగళవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయం వద్ద పంచాయతీ కార్యదర్శులకు, సచివాలయ సిబ్బందికి పంచాయతీల అభివృద్ధి, ప్రణాళికలపై జరుగుతున్న శిక్షణను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. గత ఏడాది పాలనలో పంచాయతీల్లో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై పున పరిశీలన చేసి రానున్న ఆర్థిక సంవత్సరంలో పంచాయతీల అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేసి సుస్థిర అభివృద్ధికి ఇస్తున్న శిక్షణను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకొని పంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో వివిధ శాఖల మండల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కొమరాడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఇతర సచివాలయ ఉద్యోగులకు ఒకరోజు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఎస్.రమేష్ మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధి, పురోగతి సూచన అనే అంశంపై శిక్షణ నిర్వహించినట్టు తెలిపారు. ఈ శిక్షణా తరగతులకు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, వైద్య ఆరోగ్య శాఖ ఎఎన్ఎంలు, పది విభాగాలకు చెందిన సిబ్బందితో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలూ చేపడుతుందన్నారు. ప్రతి పంచాయతీలో ఉన్న జనాభా ప్రతిపాదికన అభివృద్ధి ప్రణాళికలు సిద్ధం చేసేందుకు ఈ శిక్షణ తరగతులు దోహదపడతాయని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని సిబ్బంది పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రాధాకృష్ణ, ఎంఇఒ-2 తిరుపతినాయుడు, ఎపిఎం సురేష్ బాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డెంగీ పట్ల అప్రమత్తత అవసరం

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

డెంగీ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి లక్షణాలు గుర్తించి తక్షణమే వైద్యం చేయించుకోవాలని తాడికొండ పిహెచ్‌సి వైద్యాధికారి ఎం.బుద్దేశ్వరరావు కోరారు. జాతీయ డెంగీ మాసోత్సవం సందర్భంగా తాడికొండలో మంగళవారం డెంగీపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డెంగీ సోకిన వారికి అధిక జ్వరం, తలనొప్పి, వాంతులు, కండరాలు, కీళ్ల నొప్పులు, చర్మపు దద్దుర్లు వంటి లక్షణాలు కలిగి ఉంటాయన్నారు. వ్యాధి నివారణకు ఎక్కువ విశ్రాంతి, పుష్కలంగా ద్రవాలు తాగాలని అన్నారు. డెంగీ జ్వరం సాధారణంగా 2 నుండి 7 రోజుల వరకు ఉంటుందని, ఒక వారం తర్వాత కోలుకుంటారని తెలిపారు. అయినప్పటికీ కొంతమందికి తీవ్రమైన ప్రాణాంతకం కావచ్చు అన్నారు. కావున ఇంటి పరిసరాలు శుభ్రం ఉంచుకోవాలని, ఇంటి పైన నీటితో టైర్లు, ట్యూబులు వాటిని దూరంగా పారావేయాలని అన్నారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ లు ఎన్. రత్నప్రసాదరావు, ఎస్‌వి ప్రకాష్, బి. లక్ష్మణ, రాజేష్, ఎఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేసిన పిఒ

ప్రజాశక్తి - సీతంపేట

స్థానిక ఐటిడిఎ పరిధిలోని బుడగరాయి ఆశ్రమ పాఠశాలను ఐటిడిఎ పిఒ సి.యశ్వంత్ కుమార్‌రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను పరిశీలించారు. వసతిగృహ గదులను పరిశీలించి పరిశుభ్రంగా ఉండాలని అన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని సూచించారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధన ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెద్దూరులో డిపిఒ పర్యటన

సీతంపేట : మండలంలోని పెద్దూరులో జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు మంగళవారం పర్యటించారు. ఇంటింటికి చెత్త సేకరణా, మంచినీటి ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్ జరుగుతున్న తీరును గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. అదేవిధంగా మంచినీటి వనరులు ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకును కూడా పరిశీలించారు. దాన్ని మీదకు వెళ్లేందుకు అవసరమైన మెట్లు పాడైపోవడంతో వాటిని వెంటనే రిపేర్ చేయించాల్సిందిగా పంచాయతీ కార్యదర్శినిఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ కె.సత్యం, పంచాయతీ కార్యదర్శి బి రామకృష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ముద్దుబిడ్డ వైఎస్

ప్రజాశక్తి - పార్వతీపురం టౌన్

కాంగ్రెస్ ముద్దుబిడ్డ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పార్టీ పార్వతీపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్తిన మోహన్‌రావు అన్నారు. మంగళవారం కాంగ్రెస్ నాయకులు వి.దాలినాయుడు, సిరిసిపల్లి సాయి శ్రీనివాస్, కోలా కిరణ్ కుమార్, పాలక రంజిత్ కుమార్‌తో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్ వద్ద గల వైఎస్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో ముఖ్యమంత్రిగా వైయస్సార్ ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

హాస్టళ్లను పరిశీలించిన మలేరియా స్టేట్ కన్సల్టెంట్

ప్రజాశక్తి - కురుపాం

ఏజెన్సీలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలలు, వసతి గృహాలను మలేరియా నివారణ కోసం చేపడుతున్న కార్యక్రమాలను మంగళవారం మలేరియా స్టేట్ కన్సల్టెంట్ ఎస్.రామచంద్రరావు పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల వసతి గృహాల్లో ఎసిఎం స్ప్రేయింగ్ నిర్వహించారో లేదోన్న విషయం తనిఖీ చేశారు. అలాగే జ్వరాల తీవ్రతపై హాస్టల్ వార్డెన్ సూర్యనారాయణను అడిగి తెలుసుకున్నారు. సిక్ రూమ్‌లో ఉన్న విద్యార్థులను పరిశీలించి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. మలేరియాపై అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ అధికారి కె.రాధాకృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటి చెత్త సేకరణ పరిశీలన

ప్రజాశక్తి - గుమ్మలక్ష్మీపురం

మండలంలోని కొండవాడ పంచాయతీ పులిగూడలో ఇంటింటి చెత్త సేకరణను ఎంపిడిఒ త్రివిక్రమరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రీన్ అంబాసిడర్లు ప్రతి ఇంటికి వెళ్ళి చెత్తను సేకరించి తడి, పొడి చెత్తను వేరు చేయాలన్నారు. అలాగే చెత్త ద్వారా సేంద్రియ ఎరువులు తయారు చేసి దాని ద్వారా ఆర్థిక వనరుగా మార్చుకోవాలన్నారు. అనంతరం గ్రామంలోని మంచినీటి ట్యాంకులను పరిశీలించి అక్కడ వాటర్ ట్యాంక్‌లో బ్లీచింగ్ కలిపి సీజనల్ వ్యాధులు రాకుండా తగు జాగ్రత్త తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తల్లిదండ్రుల సమావేశం విజయవంతం చేయాలి

ఈనెల 10న జరగబోయే తల్లిదండ్రుల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంపిడిఒ త్రివిక్రమరావు కోరారు. స్థానిక బి ఎస్ ఆర్ కళ్యాణ మండపంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. తల్లిదండ్రుల సమావేశం రోజున ప్రతి విద్యార్థి, వారి తల్లిదండ్రులు తప్పనిసరిగా హాజరయ్యాలా చూడాలన్నారు.

డ్రమ్ సీడర్‌తో విత్తు రైతుకు మేలు

ప్రజాశక్తి - మక్కువ

రైతులు ప్రస్తుత ఖరీఫ్‌లో డ్రం సీడర్ వినియోగం ద్వారా వరి విత్తనాలు, నవధాన్యాలు పెట్టడం వల్ల ఎంతో మేలు చేకూరడమే కాకుండా దిగుబడులు పెరిగి అవకాశం ఉందని ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్ట్ అధికారి ఎం.శ్రవణ్ కుమార్ అన్నారు. మండలంలోని శంబంలో మండల వ్యవసాయాధికారి సిహెచ్.భారతి ఆధ్వర్యంలో వరి డ్రమ్ సీడ్ పద్ధతిలో నవధాన్యాలు వేశామన్నారు. ఈ సందర్భంగా శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ డ్రమ్ సీడర్ పద్ధతిలో ముందుగా ఐదు రకాల విత్తనాలు డ్రమ్ సీడర్ వేసుకువాలని సూచించారు. ఇలా వేయడం వల్ల కలుపు తగ్గుందని, నవధాన్యాలను వీడింగ్ చేస్తే భూమిలో సేంద్రియ కర్బనం ఏర్పడి, భూసారం పెరిగి అధిక దిగుబడి సాధించవచ్చన్నారు. గంజి శ్రీరాములు, కుడమల శ్రీనివాసరావు రైతుల ఎకరన్నార పొలంలో ఈ పద్ధతి వేయించారు. కావున రైతులంతా ఈ పద్ధతిని పాటించాలన్నారు అంతకు ముందు వెంకటబైరిపురం, డి.శిర్లాంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎ సీఎహెచ్. శారద, మండల ఇంచార్జి ఉర్లక నాగార్జున, ఐసీఆర్పీలు అల్లు వెంకటరమణ, చింతాడ లక్ష్మణ, కొండతామర అప్పలరాజు, రైతులు పాల్గొన్నారు.